aglasem.com

FOR KARNATAKA CLASS 10 PREPARATION

Karnataka SSLC Model Question Paper 2027 for Telugu First Language (Paper 4) Key Answers

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 10	2027	Answer Key	Telugu

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯ ನಿರ್ಣಯ ಮಂಡಳಿ

6ನೇ ಅಡ್ಡರಸ್ತೆ ಮಲ್ಲೇಶ್ವರಂ ಬೆಂಗಳೂರು- 560003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

6th Cross, Malleshwaram, Bengaluru – 560 003

2026-27 ರ ಎಸ್. ಎಸ್. ಎಲ್. ಸಿ ಮಾದರಿ ಉತ್ತರ ಪತ್ರಿಕೆ-4

S.S.L.C. MODEL ANSWER PAPER - 4 : 2026 - 27

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು

Subject : First Language — TELUGU

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ: 04-L **Subject Code : 04L**

ಸಮಯ: 3-15 ನಿಮಿಷಗಳು] [Time : 3 Hours 15 Minutes

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು: 100] [Max. Marks : 100

ప్రశ్నల సంఖ్య	ప్రశ్నానుసార మౌల్యమాపన0	అంకములు

| సరైన జవాబు ని ఎన్నుకుని రాయడం 6x1=6

1 ఎ) సవర్ణదీర్ఘ సంధి

2 బి) ద్వంద్వ సమాసము

3 ఎ) వనం

4 డి) చతుర్థి

5 ఎ) త్రికములు

6 డి) ద్రౌపది

|| కింది వాటికి పద సంబంధాలను రాయడం 4x1= 4

7) లింగ, వచన , విభక్తులు లేనిది.

8) సరస్సు

9) అసత్యం

10) బమ్మ, బొమ్మ

||| కింది వానికి ఒక వాక్యంలో జవాబులు రాయడం 7X1 = 7

11)గంగా స్నానం పాపాలను పోగొడుతుంది .

12) అంధకారంలో అల్లాడే దీపం బల్లి నాలుక మీద ముళ్ళలో చిక్కుకున్న పురుగు లాంటిది. నిమిషంలో నశిస్తుంది.

13) మానవుని ఆనందమునకు ' అభ్యుదయమునకు ముఖ్య కారణం పొదుపు.

14) కల్పనా చావ్లా హర్యానాలోని ముల్తాన్ జిల్లా కర్నూల్లో జన్మించింది.

15) ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి.

16) రేపు మీద చూపు ఉన్నది యువతకు మాత్రమే.

17) తండ్రి సుఖం కోసం జీవితాంతం బ్రహ్మచారిగా గడిపిన వ్యక్తి భీష్ముడు.

IV మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం 10 x 2 = 20

18) ఇంద్రియ నిగ్రహం సంతృప్తి సక్రమ జీవన విధానమును ఎవడ లవర్చుకొనునో వాడే మితవేయమును పాటింపగలడు.

19)ఒక చిన్న వ్యాపారి అయితే తనకు జరగబోయే నష్టాన్ని అంచనా వేసుకుని అంతటితో ఆ దుకాణాన్ని మూసివేస్తాడు. కానీ వాణిజ్యవేత అయిన వ్యక్తి ఆ నష్టం ఎందుకు జరిగిందో విశ్లేషించుకొని, కారణాలు తెలుసుకొని, అవి పునరావృతం కాకుండా మళ్లీ వ్యాపారాన్ని కొనసాగిస్తాడు.

20) ప్రాచీన ఆధునిక భావనలకు వడపోతగా తయారైన పద్య గద్య సంకల గ్రంధాలను తరచూ చూస్తూ వీలైతే కొన్నింటిని కంఠస్థం చేయాలి ఈ కృషి వల్ల ఎవరికి వారు సాహిత్య శిల్ప కళా విజ్ఞతను తమకు తెలియకుండానే పొందగలరు.

21) సామెతలు రెండు రకాలు :

1) గ్రంథస్థ సామెతలు

ఉదా :అనువుగాని చోట అధికుల మనరాదు.

2) జనప్రియ సామెతలు

ఉదా:తింటే గారెలు తినాలి. వింటే భారతం వినాలి.

22) ఇటీవల బెంగళూరులోని ఒక వృద్ధాశ్రమంలో ఒక ముసలి తల్లి నేనిక్కడ ఉండలేను బాబూ, నా కొడుకు ఇంట్లో నన్ను వదిలిపెట్టండి. మీకు పుణ్యం ఉంటుంది .వాళ్లు చెప్పులు వదిలే చోటైనా సరే పడుంటాను అని బోరున విలపించడం చూసి అక్కడ సిబ్బంది వారే కంటతడి పెట్టారట !

23) గ్రంథ రచనయా ప్రభూ! నిరుపహతి స్థలము .ఆత్మకు ఇంపగు భోజనం. ఊయల మంచము. ఊహ తెలియంగల లేఖక పాఠములు ఉండిన గదా కృతి రచన అని పెద్దన రాయలతో అన్నాడు.

24) తుంగభద్రా నది ఆంధ్ర భూమాత నడుమున అలంకరించుకున్న బంగారు మొలనూలుగా అలరుచున్నది . హంపి దాని కులికి పూసలాగా భావింపబడుతూ అందంగా ఉన్నది.

25) దట్టమైన వెంట్రుకల కొప్పుల వంటి చీకట్లు కలకాలం అందాలు చిందించాలి. నల్ల కలువల లాగా ప్రకాశించే చీకట్లు సరస్సులలో వ్యాపించాలి. నీలి మేఘాల లాగా ఆకాశంలో వ్యాపించే చీకటిఆకాశంలో విహరించాలి. యువతి కనుపాప లాంటి చీకటి ఎదలో ప్రేమను కురిపించాలి. చీకట్లే కురులై, ప్రవాహాలై, పరుగులెత్తాలి. ఏనుగులై,గుర్రాలై, మనుషులకు హాయి నివ్వాలి. పూవులై, దండలై , భూమి అంతటా నిండి మానవులకు మోహాన్ని కలిగించాలి.

26) కర్ణుని మాటలు విని కుంతీదేవి విలవిలలాడిపోతూ, మాట రాక కాసేపటికి ఎలాగో గొంతు పెగల్చుకొని, నాయనా! కుమారులు ఇద్దరు ఒకరినొకరు పొడుచుకొనుచుండగా ,కన్నతల్లి చూసి ఎలా భరించగలదని కుంతీదేవి పలికింది.

27) మమకారం పాఠ్యభాగమును రచించినది పిల్లలమర్రి పినవీరభద్రుడు. ఆయన 15వ శతాబ్దానికి చెందిన వాడు.

V కింది కవుల కాలము బిరుదము మరియు రచనలను తెలపడం : 2x3 =6

28) శ్రీదేవులపల్లి రామానుజరావు

రచయిత పేరు : శ్రీ దేవులపల్లి రామానుజరావు

కాలము: 1917 – 1993

జన్మస్థలం: వరంగల్లు

రచనలు :పచ్చ తోరణం, నవ్య కవిత నీరాజనం, వ్యాసమంజుష మొదలగునవి.

విశేషాంశాలు: సురవరం ప్రతాప రెడ్డి గారి గోల్కొండ పత్రికా సంపాదకుడిగా పనిచేశాడు.

29) ఎర్రా ప్రెగ్గడ

కవి పేరు: ఎర్రా ప్రెగ్గడ

కాలము :14వ శతాబ్దము

రచనలు : రామాయణము,హరివంశము ' నృసింహ పురాణము, మహాభారతంలోని అరణ్యపర్వశేషము.

బిరుదులు : ప్రబంధ పరమేశ్వరుడు, శంబుదాసుడు.

విశేషాంశాలు: కవిత్రయంలో చివరివాడు

VI కింది పద్యపాదనకు గణ విభజన చేసి,ఎతిని గుర్తించి ఏ పద్యపాదమో తెలపడం 1x3 = 3

30) ద్వైతవ నంబున ట్టిసుఖ వాసము గోవుల కెందులే దుధా

U I I U I U I I I U I I U I I U I U I U

లక్షణాలు:

1) పై పాదమునందు వరుసగా భ, ర, న,భ,భ, ర, వ అను గణములు కలవు. 2) ప్రతిపాదనందు 20 అక్షరాలు గలవు.
3) 1- 10వ అక్షరములకు యతి మైత్రి కలదు.
4) ప్రాస నియమం కలదు .
5) పై పాదము ఉత్పలమాలకు చెందిన వృత్త పద్యము.

VII కింది వాక్యం నందలి అలంకారమును వివరించడం : 1x 3 = 3

31) వాక్యము ఉపమాలంకారమునకు చెందినది.

ఉపమేయము :సీత

ఉపమానము :గీత

ఉపమావాచకము: వలె

సమాన ధర్మం :అందంగా నృత్యం చేస్తున్నది.

VIII కింది సామెతలలో ఒకదానిని వివరించడం: 1X3 = 3

32) భక్తి కలుగు కూడు పట్టడైనను చాలు

నిర్వచనం: సామెత " సామ్యత" అను పదం నుండి పుట్టింది. ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండి తార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం .చెప్పదలుచుకున్న భావాల్ని, అభిప్రాయాల్ని, సంక్షిప్తంగా, సూటిగా, శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా:భక్తి కలుగు కూడు పట్టడైనను చాలు

వివరణ: ప్రేమగా ,భక్తి భావంతో, పెట్టే పట్టడం భోజనం అయినను మనసుకు సంతృప్తిని ఇస్తుంది అనే సందర్భంలో ఈ సామెతను ఉపయోగిస్తారు.

(లేదా)

పేదవాని కోపం పెదవికి చేటు

నిర్వచనం: సామెత "సామ్యత" అను పదము నుండి పుట్టింది ఒక జాతి సంస్కృతికి అడ్డం పద్ధం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండి తార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం చెప్పదలుచుకున్న భావాలని అభిప్రాయాల్ని సంక్షిప్తంగా సూటిగా శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు

ఉదా:పేదవాని కోపం పెదవికి చేటు

వివరణ:పేదవాడు ఏమి మాట్లాడినా తనకే ముప్పు వాటిల్లుతుందనే సందర్భంలో ఈ సామెతను ఉపయోగిస్తారు.

IX సందర్భాలను వివరించడం 6x 3 =18

33)ప్రకటించి చెప్పేదా బాటించు వినుడు

పరిచయం : పై వాక్యం గోనబుద్ధారెడ్డి రచించిన త్రిజటా స్వప్నం పాఠంలోనిది.

సందర్భం:త్రియట కలగని రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ:నేనొక కలగన్నాను. మీకు చెబుతాను వినండి. శ్రీరాముడు ఏనుగు మీద రాగా చూశాను. లక్ష్మణుడు సేవకుడే వస్తుండగా చూశానని రాక్షస స్త్రీలతో త్రిజట పలికింది .

34) అన్యోన్యమైత్రి బొదలు నట్టి తెరగు నడపవలయు

పరిచయం: పై వాక్యాన్ని పింగళి సూర్యుని రచించిన విన్నపం పాఠంలోనిది.

సందర్భం:ఇంద్రుడు వజ్రనాభునితో పలికిన సందర్భంలోనిది.

వివరణ: చంపడాలదాకా ఎందుకు ?నీవు మేము అన్యోన్యంగా బ్రతికే మార్గం ఆలోచించాలి కానీ పోట్లాడుకోవడం దాకా మంచిదా? ఓ పుణ్యాత్ముడా తొందరపాటు ఎందుకని ఇంద్రుడువజ్ర నాభుడితో అన్నాడు.

35) కన్నులు నీటితోడ కులకంబగుచుం భవన్ముఖాబ్జమున్

పరిచయం :పై వాక్యాన్ని పిల్లలు మర్రి పిన వీరభద్రుడు రచించిన మమకారం పాఠంలోనిది.

సందర్భం:కణ్వ మహర్షి శకుంతలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ:ఓ శకుంతల చెంతనున్న స రోవరంలో వికసించి మకరంద బిందువులతో నిండిన పద్మాలను ప్రతిదినము చూస్తుంటాను . వాటిని చూస్తూ ఉంటే నీవు పక్కన కూర్చొని ఉన్నట్టు కన్నీటితో నిండిన పద్మములాంటి నీ మొఖం గుర్తుకు రావటం ఎప్పటికైనా మర్చిపోగలనా? అని కణ్వ మహర్షి శకుంతలతో అన్నాడు.

36) పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది

పరిచయం:పై వాక్యం కల్పనా చావ్లా పాఠంలోనిది.

సందర్భం:కల్పనా చావ్లా గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ: కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని , గగనగామియై, గ్రహాంతర యానం చేసి, గ్రహాల గుట్టు మట్లు రట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని 'పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది.

37) ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు

పరిచయం :పై వాక్యం డా. చంద్రశేఖర్ కంబార పాఠంలోనిది.

సందర్భం: డా.చంద్రశేఖర్ కంబార గారు గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ:కంబార ఆరాధించింది కావ్యాన్ని, ఆనందించింది నాటకాన్ని, 1958 నాటికి 'ముగుళు' కవితా సంకలనాన్ని ప్రకటించిన కంబార 'హేళతిన కే ళ' అనే రెండవ కవితా సంపుటిని కూడా ప్రకటించారు . ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు.

38) గుణములే పూజాస్థానములు ప్రభూ!

పరిచయం: పై వాక్యాన్ని డా. అంతటి నరసింహం రచించిన భువన విజయం పాఠంలోనిది .

సందర్భం:అప్పాజీ రాయలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ:రాయలు వీరమనాయుడితో నాగమనాయుడు నీకు తండ్రి కదా? అని ప్రశ్నించగా అప్పుడు అప్పాజీ గుణములే పూజాస్థానములు ప్రభూ!అన్నీ తెలుసుకునే మనవి చేయుచున్నాను అని అప్పాజీ రాయల తో అన్నాడు.

X పద్య సారాంశాన్ని రాయడం 1x 4 = 4

39) చైత్రోత్సవాలలో వసంతాలాడు శ్రీ లక్ష్మీదేవి ఇంటి చేతి గాడు రైతు. జగత్తు కంతా సుఖశాంతులను చేకూర్చి, పెంపు చేసి తాను మాత్రం పస్తులుండెడి గృహస్తు రైతు.

X కింది పద్యమును పాదభంగం లేకుండా రాయడం 1x4=4

40) తనకున్ గాని ధనంబదేల ముదిమిన్ ధన్ బ్రోగాలేని నం

దనుడేలా? తరి రాని వాన మరి రాదా నేల కష్ట స్థితిన్

గన రాకుండిన బంధువేల? సమయాన న్ చేతికి దిక్కునన్

తృణమే మేరు సమంబు గాదె గిరిశా యి యీ శాన సోమేశ్వరా!

(లేదా)

చదువది ఎంత కలిగిన రసజ్ఞత ఇంచుక చాలకున్న నా

చదువు నిరక్తకంబు గుణ సం యుతులెవ్వరు మచ్చ రెచ్చటం

బదునుగ మంచి కూర నలపాకము చేసిన నైన నందు నిం

పొద వెడునుప్పు లేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

XI ఏవేని రెండు ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయడం 2x4=8

41) ఆవు దూడకు చెప్పిన హితవచనాలను తెలపండి

అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలు ఇచ్చి వస్తానని వేడుకొనగా పులి అనుమతి ఇచ్చింది. ఆవు పరిగెడుకుంటూ తన బిడ్డ దగ్గరకు పాలు ఇవ్వడానికి వచ్చింది.

తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆందోళన చెందింది. బిడ్డతో ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను ఈ దినంతో నీకు నాకు రుణం తీరిపోయింది . ఇకపై నన్ను ఎప్పుడు గుర్తుకు తెచ్చుకోకు . నాపై ఆశలు వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాడ వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు. గుంపులో కలబడవద్దు. నూతుల దరులలోను, లోతైనచోట్ల ఎంత లేత గడ్డి ఉన్నా ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు అపాయకరమైన జీవులు ఉన్న నీటిని తాగడానికి వెళ్ళకు. తామర తోడులోని దారం, గడ్డి పోచ, దూది , భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక . అలాగే తల్లి లేని బిడ్డడన్న చాలా తేలిక అని ఆవు దూడకు హిత వచనాలు పలికింది.

(లేదా)

అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తానని వేడుకున్నది పులి నుండి అనుమతి తీసుకుని తన బిడ్డకు పాలు ఇవ్వడానికి పరిగెడుతూ ఇంటికి చేరుకున్నది ఆవు దూడకు పాలిస్తూ ఇలా ఆలోచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆందోళన చెందింది. ఆ ధేనువు తన బిడ్డతో ఇలా అన్నది .ఓ నాయనా ! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు బుణం ఈ దినంతో తీరిపోయింది. ఇకపై ననెప్పుడూ గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాల వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవులు వెంబడి వెళ్ళవద్దు. గుంపులో దూరి కలబడవద్దు అని ఆవు దూడకు కొన్ని హితవచనాలు పలికింది.

తల్లి మాటలు విని దూడ అమ్మా! ఇది ఏమి ఇలా మాట్లాడుతున్నావు అని అడగగా ఆవు తనకు పులికి మధ్య జరిగిన వృత్తాంతాన్ని దూడకు చెప్పింది. అది విని దూడ బాధపడి కన్నీటి ధారలతో గడగడా వనికింది. అమ్మ నీవెక్కడికి ? నన్ను వదిలి పులికి ఆహారంగా వెళ్తావా? సరే నీవులేని ఈ బ్రతుకు నాకెందుకు? అని వాపోయింది. అప్పుడు ఆవు దూడకు తన చల్లని మాటలతో నచ్చజెప్పి దూడను అక్కడే ఉండేలా చేసి పులికి ఆహారంగా ఆవు అడవికి వెళ్ళింది.

41) కలహ కారణం పాఠ్యభాగ మాధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి

పాండు కుమారులలో భీముడు కొంచె పిల్లవాడు. బలిష్ఠుడు. మోటుగాడు. వాడు కురు కుమారులను బాల క్రీడలలో పలుమారు పరీభవించి పరిహసించుచుండెడివాడు.

జలకేలి వేళలో భీముడు రెండు చంకల క్రిందను పదేశి మందిని ఇరక పట్టుకొని నీట ముంచి అదిమిపెట్టి వారు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతుండుట చూచి వదిలి నవ్వెడివాడు నియుద్ధ క్రీడలలో దుర్యోధన దుశ్శాసనలను పిడుగులు వంటి తన పిడుగుద్దులతో మిక్కిలిగా నొప్పిం చెడివాడు. కసి పూని కౌరవులందరూ ఒక్క మొత్తముగా కలిసినను పట్టుబడక గున్న ఏనుగు వలె వారి అందరిని కూలద్రోసి కుమ్మి కుమ్మి ఘోష పెట్టిడి వాడు . ఒక మాటు కౌరవులు కొందరు పండ్ల కొరకు ఒక చెట్టు ఎక్కి ఉండగా చూసి భీముడు చెట్టును బిట్టుగా తన్నినాడు. ఆ తన్నుతో కాయలతో పాటు కౌరవులను జలజల రాలి పడినారు. ఇవన్నీయు పిల్ల చేష్టలు గాని భీముడు ద్రోహబుద్ధితో చేసిన పనులు కావు.

(లేదా)

ధృతరాష్ట్రుడు సోదరుని యందలి ఆదరాభిమానముల చేత పాండవులను తన ఇంటనే ఉంచుకొని తన బిడ్డలతో సమానంగా ప్రేమించి, ' విద్యాబుద్ధులు నేర్పించుచున్నాడు . పాండు కుమారులుమంచి తెలివితేటలు గలవారు. సహజంగానే వినీతులు. పైగా తండ్రి ఎండ తప్పిన వారగుట చేత , ఉన్నది పరగృహము కావునను అణగి మణగి మెలుగుచు, తాతగారికిని ,పెద్ద తండ్రి గారికిని,దక్కిన పెద్దలకు విధేయులై, చుట్టాలకు తలలోని నాలుకలై ,అందరి మన్ననలకు భాజనలు అయినారు దుర్యోధనాధులకు అది ఒప్పలేదు. వారు మహారాజు బిడ్డలు ఉన్న ధీమాకు గలవారు . అందువలన పెద్ద పిన్న అంతరములు అంతగా పాటించువారు గారు. వారికి పాండవులు జ్ఞాతులు కదా! జ్ఞాతిత్వమే విరోధ హేతువై ఉండగా పై పెచ్చు వారు తమ ఇంట తమకంటే మిన్నగా మనలను అందుచున్నారు. ఇది ఎట్లు సహ్యమగును. గతిమాలి మా పంచనబడి ఉన్న ఈ నిర్భాగ్యులకు ఇంత మన్ననయా అన్న భావము కౌరవులకు ఏర్పడినది దానికి తోడు చదువు సంధ్యల యందును ,సాము గరిడీల యందును, తమకంటే వారు పై చేయిగా మెట్టుకు మెట్టు ఎక్కి పోవుచుండుట మరింత ఈర్షకు హేతువు అయినది.

XIII కింది గద్యాన్ని చదివి దిగివచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు రాయడం

1x4=4 (2+2)

43) అ) జాతిపిత అని గాంధీ గారిని అంటారు.సత్యం, ధర్మం, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకున్నాడు.

ఆ) మహాత్మా గాంధీ 2 /10 /1869వ సంవత్సరమున గుజరాత్ రాష్ట్రంలోని పోర్ బందర్ గ్రామంలో జన్మించారు.

XIVకింది వానిలో ఒక లేఖ రాయడం 1x5=5

44) నీవు చూసిన విహారయాత్ర విశేషాలు వివరిస్తూ మిత్రులకు రాయండి

బెంగళూరు,

25/8/26.

ప్రియమైన మిత్రుడు ఉదయ్ కుమార్ కు రాయి ఉత్తరం ఏమనగా ఇక్కడ నేను క్షేమంగా ఉన్నాను అక్కడ నీవు కూడా క్షేమంగా ఉండాలని కోరుచున్నాను

ముఖ్యంగా వ్రాయ ఉత్తరం ఏమనగా నేను మా పాఠశాలలో ఇటీవల మైసూర్ యాత్రకు ఉపాధ్యాయులతో కలిసి వెళ్ళాము. మైసూర్ లో ముందుగా చావండి కొండకు వెళ్లి చాముండేశ్వరి దేవినిదర్శించుకున్నాము.తర్వాత జంతు ప్రదర్శించాలకు వెళ్ళాము అక్కడ అనేక రకాల జంతువులు చూశాము జింకలో ఏనుగులు అనేక రకాల పాములు అక్కడ చాలా ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణములోఆనందంగా గడిపాము.మధ్యాహ్న భోజన కార్యక్రమం ముగిసింది ఆ తర్వాత ప్యాలెస్ కి వెళ్ళాము ఆ రాజుల యొక్క అనేక రకాలైనటువంటి కత్తులు, ఆయుధాలను తిలకించాము. అక్కడ మైసూర్ రాజ్యాన్ని పరిపాలించినటువంటి రాజుల గొప్పతనాలను తెలుసుకున్నాము. ఆ తర్వాతటిప్పు సుల్తాన్ సమాధి ఇవన్నీ చూసి తిరిగి బెంగళూరు చేరుకున్నాము నీవు కూడా వీలైతే మైసూరు వెళ్లి అక్కడ ఉండేటువంటి ప్రసిద్ధమైనటువంటి స్థలాలను దర్శించాలని కోరుచున్నాను

ఇట్లు

నీ ప్రియ మిత్రుడు

విద్యాధర్. పి,
10వ తరగతి
ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాల,
శివాజి నగర్ , బెంగళూరు

కవర్ పై చిరునామ:

ఉదయ్ కుమార్. పి.

10వ తరగతి ,

ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాల,

దొడ్డబల్లాపుర (తాలూకా) ,

బెంగళూరు (గ్రామాంతర జిల్లా).

(లేదా)

మీ గ్రామానికి కావలసిన కనీస సదుపాయాల గురించి మీ ఎమ్మెల్యే గారికి లేఖ రాయండి

26/8/2026,

పాలన జోగహళ్ళి,

గౌరవనీయులైన యలహంక ఎమ్మెల్యే గారికి పాలన జోగ హళ్ళి ప్రజలు చేయు విన్నపం ఏమనగా !

ఆర్యా!

మా గ్రామం పాలన జోగహళ్లి. యలహంక తాలూకాలో ఉన్నది.మా గ్రామంలో కనీసం రెండు వేల మంది పైగా జనాభా ఉన్నది.ఇక్కడ త్రాగడానికి త్రాగునీరు లభించడం చాలా కష్టంగా ఉన్నది.అర్ధ కిలోమీటర్ పైగా వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది అలాగే కరెంటు సమస్య తీవ్రంగా ఉన్నది రాత్రి సమయంలో కరెంటు ఎప్పుడు కొడితే అప్పుడు తీసి వేస్తున్నారు విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది.పారిశుద్ధ సమస్య కూడా అధికంగా ఉన్నది మురుగునీరు రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ పారుతూ ముసలి వాళ్లకు ఆడవాళ్లకు పిల్లలకు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఇక్కడ 250 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు కలరు . గ్రంథాలయ వసతి కూడా లేదు.అలాగే మా గ్రామానికి బస్సు సౌకర్యం తక్కువగా ఉన్నది ఉదయం సాయంకాలం విద్యార్థులు ఎక్కువమంది ప్రయాణం చేయడం వలన ఉదయం సాయంకాలం పూట బస్సు సదుపాయం కల్పించవలసిందిగా మనవి చేసుకుంటున్నాము.పైన తెలిపిన సమస్యలన్నిటిని త్వరగాపరిష్కరిస్తారని, గ్రామ ప్రజలందరూ విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు

పాలన జోగహళ్లి గ్రామ ప్రజలు,

కవర్ పై చిరునామా :

ఎమ్మెల్యే గారు,

యలహంక,

బెంగళూరు (ఉత్తర జిల్లా).

XV 15 వాక్యాల మించకుండ వ్యాసం రాయడం 1x5 = 5

45)విద్యార్థులు సంఘ సేవ

ఉపోద్ఘాతము:శ్రద్ధ, ఆసక్తి, క్రమశిక్షణలే ఊపిరిగా విద్యనభ్యసించేవాడు లేదా విద్యను అర్థించువాడు విద్యార్థి. మానవుడు విద్యను అభ్యసించుట ద్వారా విజ్ఞానాన్ని పొంది దాని ద్వారా జీవిత సమస్యలకు పరిష్కారములను కనుగొనే సమర్థులై ఉంటారు అంతేగాక సామాజిక సమస్యలను

పరిష్కరించగలడు అందుకే ఏ పౌరుడు చేయలేని సామాజిక సేవ విద్యార్థి చేయగలడు. ఎందుకంటే విద్యార్థి దశలోనే జిజ్ఞాస చురుకుదనము జవసత్వాల బలము మానవునికి అధికంగా ఉంటాయి అందుకే విద్యార్థులు సంఘసేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనగలరు.

వ్యాస విషయం:దుర్గాబాయి దేశ్ ముఖ్ ఈశ్వరచంద్ర విద్యాసాగర్, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గాడి చర్ల హరి సర్వోత్తమరావు మొదలగు సంఘసంస్కర్తలు ఉడుకు రక్తం ఉన్న యవ్వనంలోనే సంఘసేవకు నడుం బిగించారు అసలు సంఘ సేవ ఎందుకు చేయాలి? ఎందుకంటే వ్యక్తులు సమాజం వేరు కాదు సమాజ శ్రేయస్సు వ్యక్తి శ్రేయస్సు సమాజం బాగుంటే వ్యక్తి జీవితం బాగుంటుంది కాబట్టి సమాజాన్ని తీర్చిదిద్దుకోవాలి. అదే సంఘ సేవ సొంత లాభం కొంత మానుకో పొరుగు వారికి తోడ్పడవోయ్ ఒక మనిషి తన తోటి మనిషికి సహాయ పడడం మానవతా లక్షణం మనం 10 మందితో కలిసి సంఘ జీవనం సాగించేటప్పుడు మన వల్ల అంతో ఇంతో ప్రయోజనం సమాజానికి కలిగితే అంతకంటే ధన్యత మరి ఏముంటుంది. పరోపకారార్థం మేషం శరీరం అనే ఆ వ్యక్తికి తగినట్లుగా మానవుడు మానవ సేవ చేసి మాధవుడు కావాలి. మదర్ తెరిసా వంటి గొప్ప వారి స్ఫూర్తితో విద్యార్థులు సమాజ సేవలో నిమగ్నం అవ్వాలి .అందుకోసం విద్యార్థులు సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి.

1) ప్రమాదంలో చిక్కుకున్న ఆపనులకు సేవ చేయాలి.
2) వృద్ధులకు వికలాంగులకు చిన్న పిల్లలకు చేయూతనివ్వాలి.
3) నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి.

4) స్కౌట్ ,ఎన్.ఎస్.ఎస్ ,యన్.సి. సి, మొదలగు సేవా సంస్థలలో చేరి సమాజ సేవ చేయాలి.
5) జీవితంలో చదువురాని వారికి కనీసం పదిమందికైనా చదువు నేర్పించి జీవితం సార్థకం చేసుకోవాలి.
6) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విద్యార్థులు అంతా జట్టుగా ఏర్పడి ఆపన్నులకు సేవలు అందించాలి.
7) ఎయిడ్స్ హెపటైటిస్ మొదలగు వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించి ప్రజలను అప్రమత్తం చేయాలి.
8) రెడ్ క్రాస్ లయన్స్ క్లబ్ మొదలగు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే సేవ శిబిరాల ద్వారా ప్రజాసేవ చేయవచ్చు.
9) మురికివాడలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టుట మొదలగు సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.

ముగింపు:శ్రీశ్రీ గారు చెప్పినట్లు విద్యార్థులు పావన నవ జీవిత నిర్మాతలు ముందు తరం దూతలు కావున వారు సమాజ సేవకు కంకణబద్ధులు కావలెను. తమ తీరిక సమయాన్ని సమాజ సేవలో గడపలను వరకట్నం మద్యపానం జూదం మొదలగు దురాచారాలను రూపుమాపడానికి కృషి చేయాలి. అప్పుడే సమాజంలో సుఖ సంతోషాలతో వె ల్లి విరుస్తాయి.

(లేదా)

దూరదర్శన్

నిర్వచనము:చిత్రంతోపాటు, ధ్వని కూడా పుట్టించు యంత్రమును దూరదర్శన్ అంటారు. మానవుడు వైజ్ఞానికముగా సాధించిన విజయంనకు గుర్తు ఈ టెలివిజన్. దీనిని 1926లో జేఎల్ బయర్డ్, జెన్కిన్స్ అనువారు లండన్ లో కనుగొన్నారు.

ఆవశ్యకత:మానవుడు వేగంగా పలు రకంగాల యందు అభివృద్ధిని సాధించుటకు ప్రయత్నించాడు అట్టి వానిలో దూరదర్శన్ ఒకటి ఇందులో ప్రసారం గా ఉంచుట గావించబడుటకు బడుట పలు కార్యక్రమాలు ఆబాల గోపాలానికి అనేక విధాలుగా ఉపయోగించబడుచున్నది. శాస్త్రీయంగా మానవుడు అభివృద్ధి సాధించాలంటే ఇది అత్యంత ఆవశ్యకము.

దూరదర్శన్ పనిచేయు విధానము: ఈ దూరదర్శను భారతదేశంలో 1959లో మొట్టమొదటిసారిగా ఢిల్లీలో ప్రారంభించారు దూరదర్శన్ కేంద్రంలో ప్రసారం చేయు చిత్రం ను ఇళ్లలోని రిసీవర్ యంత్రము యాంటీనా సహాయంతో స్వీకరించి చిన్నతరపై చిత్రము ప్రత్యక్షము చేయును దూరదర్శన్ విస్తరణలో కిలోవార్డ్ శక్తి గల రిలే కేంద్రాలు పనిచేయను ఈ దూరదర్శన్ పనితీరులో శాటిలైట్స్ మిక్కిలి ఉపయోగపడును.

ప్రయోజనాలు :

1)దూర ప్రాంతంలో జరుగు అనేక కార్యక్రమాలను మనం ఇంటి వద్దనే ఉండి టీవీ యంత్రము యంత్రమందు హాయిగా కూర్చుని చూడవచ్చును.

2) విద్యావిద్యారంగమున దీని సేవలు ప్రశంసదాయకంగా ఉన్నవి.

3)అన్ని వయసుల వారి అభిరుచులకు అనుకూలమైన కార్యక్రమాలను ప్రసారం చేయుచు అందరినీ ఆకట్టుకుంటున్నవి.

4)సమాజము నందలి దురాచార నిర్మూలనకు ఉపద్రవములు వచ్చినప్పుడు ప్రజలను అప్రమత్తం అప్రమతులు చేయుటకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

నష్టాలు :

1)టీవీను అదే పనిగా ఎక్కువసేపు చూసిన కంటికి సంబంధించిన జబ్బులు మానసిక అలసట కలుగుతాయి.

2)దీని యందు అసభ్యకరమైన ప్రదర్శన ప్రసారం చేయుట వలన సమాజంలోని విలువలు పడిపోతాయి.

3)చైతన్య రహిత కార్యక్రమాలు ప్రజలకు విసుగు తెప్పిస్తాయి.

ముగింపు : కొంచెం ఖర్చుతో కూడిన సాధనమైనప్పటికీ దూరదర్శన్ వలన మనము పొందే ప్రయోజనాలు ఎక్కువ. మానవుడు ప్రస్తుత నాగరికత సమాజమున వేగంగా అభివృద్ధిని సాధించాలన్నా, దాని సహాయం ఎంతో అవసరం. కనుక ప్రభుత్వం దీని ప్రాధాన్యతను గుర్తించి కార్యక్రమమును మరింత విస్తృతపరచుటకు ప్రయత్నించవలెను.